# చెక్క భజన పాట

అశోకవనం చేరిన హనుమంతుల వారు సీతమ్మవారిని గుర్తు పట్టి ఆవిడ దగ్గరికి వెళ్ళి ఎన్ని రకాలుగా చెప్పినా ఆవిడ, ఈయన మాట నమ్మదు, మాటాడదు.

హనుమంతుల వారు సీతమ్మ పలుకు కోసం ఎంత ఆరాటపడుతున్నాడో తెలియచేస్తున్న ఒక చెక్క భజన పాట ఇప్పుడు చూద్దామా ?

ఏమమ్మా సీతమ్మా పిలిచీనా పలుకవు
    పిలిచీన పలుకావూ!!
పిలిచీన పలుకావూ కనులెత్తి చూడావూ
    కనులెత్తి చూడావూ!!
దీవించి నను బంపమ్మా ఓ సీతమ్మా
    సెలవిచ్చి నను బంపమ్మా !!
ఏమమ్మా సీతమ్మా పిలిచీనా పలుకవు
    పిలిచీన పలుకావూ!!
పగవోన్ని కాదమ్మా నీ పాదసేవకుణ్ణి
    నీ పాదసేవకుణ్ణి!!
ఫలమిచ్చి నను బంపమ్మా ఓ సీతమ్మా
    సెలవిచ్చి నను బంపమ్మా !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏమమ్మా సీతమ్మా పిలిచీనా పలుకవు
పిలిచీన పలుకావూ!!
రఘువంశ తిలక రామచంద్రుని భార్యవు నీవమ్మ
రమణీ మాట్లాడవమ్మా!!
ఓ సీతమ్మా దేవీ మాట్లాడవమ్మా
నీ పాదసేవకుణ్ణి!!
ఏమమ్మా సీతమ్మా పిలిచీనా పలుకవు
పిలిచీన పలుకావూ!!



PDF created with pdfFactory trial version www.pdffactory.com